www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 12, సెప్టెంబర్ 2025 పేజీలు 4

# మాటేడు పాఠశాలకు సైన్స్ పరికరాలు విరాళం

## సైన్స్‌తోనే పురోగభివృద్ధి సాధ్యం...
## దాత ఎన్ఆర్ఐ ఆలకుంట్ల సుధాకర్

తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-సెప్టెంబర్ 11:

సమాజ సమగ్ర పురోగతి సైన్స్‌తోనే ముడిపడి ఉందని, పాఠశాలకు సైన్స్ పరికరాలు మాతృమూర్తి జ్ఞాపకార్థం విరాళం ఇచ్చిన ఎన్నారై ఆలకుంట్ల సుధాకర్, గురువారం తొర్రూర్ మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన ఎన్నారై ఆలకుంట్ల సుధాకర్ సహకారంతో జీవ భౌతిక రసాయన శాస్త్ర ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ సుధాకర్ మాతృమూర్తి ఆలకుంట్ల సత్తెమ్మ జ్ఞాపకార్థం రూ.60 వేల విలువచేసే సైన్స్ పరికరాలను పాఠశాలకు దాత తండ్రి ఆలకుంట్ల ఎల్లయ్య చేతుల మీదుగా ప్రయోగశాల పరికరాలు పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, విద్యార్థి దశనుంచి సైన్స్, పరిశోధనలపట్ల ఆసక్తి  పెంపొందించుకోవాలని కోరారు. ఆధునిక ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం లేకుండా జీవితాన్ని ఊహించలేమన్నారు. పాఠశాలలో ప్రయోగశాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థి, ఎన్నారై సుధాకర్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. మిగతా 2లో..






# భూ ఆక్రమణదారుపై చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి
- సర్వేయర్ వేసిన హద్దులు తొలగింపు సరికాదు

పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు)-సెప్టెంబర్ 11:

ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూమిని ఆక్రమించి సరిహద్దులను తొలగించడం సరికాదు. భూమిని భూమిని కాపాడాలని మండల కేంద్రానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు కోరుతున్నారు. భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించడమే కాకుండా, కేసులతో ఇబ్బందులకు గురి చేస్తున్న ఆక్రమణదారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ వీరగంటి మహేందర్‌కు మిగతా 2లో..



# యూరియా కొరత ఉందంటూ చేసే అసత్య ప్రచారాలను నమ్మవద్దు

- జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల

మహబూబాద్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-సెప్టెంబర్ 11:

గురువారం జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మలలతో కలిసి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల తో జిల్లాలో యూరియా సరఫరా (పంపిణీ) పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం లిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,లి వ్యవసాయ, సహకార, అన్ని  విభాగాల తో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని (18) మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రతి రెండు గంటలకు ఒకసారి మిగతా 2లో..



# యూరియా కొరత ఉందని అసత్య ప్రచారాలను నమ్మవద్దు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలిస్తూ నివేదికలు కోరుచూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా రైతులను కలుస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న యూరియా వచ్చే యూరియా వివరాలను క్లస్టర్ల వారిగా రైతులకు సమాచారం అందిస్తూ ఉన్నారని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

జిల్లాలో (44) యూరియా అమ్మకాల కేంద్రాలు, (20) రైతు వేదికల ద్వారా మొత్తం (64) కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

మరో (10) కేంద్రాల నిర్వహణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో ఇప్పటికే రెండు కేంద్రాలకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ప్రతి 2500 ఎకరాలకు ఒక ఎరువుల అమ్మకాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకే అమ్మకాలను కొనసాగించడం జరుగుతుందని, గతంలో ఎరువుల సరఫరా పంపిణీ సంఘం యొక్క ముఖ్య కేంద్రాలలో మాత్రమే పంపిణీ చేయబడేదనీ, అందువల్ల రైతులు అనేక ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేదనీ ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్, సేల్స్ పాయింట్ల వికేంద్రీకరణ వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అదనంగా ఎరువుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయమని ఆదేశించడం వలన (64) కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం ద్వారా రైతుల సమయము వృధా కాకుండా ఉంటుందని అందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 347 మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు భవిష్యత్తులో యూరియా దొరకదనే అసత్య ప్రచారాలను నమ్మి అవసరానికి మించి గృహాలలో యూరియాను నిలువల ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎం.విజయనిర్మల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 70 వేల ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని, మొత్తం నాలుగు లక్షల 20వేల ఎకరాల పంట ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 27. వేల 347 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ గారి నిత్య పర్యవేక్షణలో రైతులకు (44) సొసైటీలకు అనుసంధానంగా తాత్కాలికంగా విక్రయ కేంద్రాలుగా (20) రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతులకు వారి వారి గ్రామాలలోనే యూరియాను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అందువలన రైతులు ఎక్కువ దూరం ప్రయాణం చేయకుండా సమయం వృధా చేయకుండా వారి వారి గ్రామాలకే యూరియా సరఫరా చేయడం వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రతినిత్యం జిల్లాలోని సీనియర్ అధికారులను, ప్రత్యేక అధికారులుగా నియమించి వారితో పాటు తహసిల్దార్లు ,ఎంపీడీవోలు, సహకార శాఖ, అన్ని విభాగాల ను సమన్వయపరిచి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ గారి ఆధ్వర్యంలో రైతులకు రక్షణ కల్పించడం కోసం సంబంధిత కేంద్రాల కేంద్రాల వద్ద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పోర్టల్ లో ఉన్నటువంటి వివరాల ప్రకారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రైతులు తమ యొక్క పాస్ బుక్ ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులను తీసుకొని కేంద్రానికి రావాల్సిందిగా కోరారు. కావున జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని నిరంతరం యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె తెలిపారు.కలెక్టర్ హైదరాబాదులోని ప్రధాన కార్యాలయం తో నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాకు అధిక యూరియా కోటా కోసం కృషి చేస్తూ అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు.






# మాటేడు పాఠశాలకు సైన్స్ పరికరాలను విరాళం..

(మొదటి పేజీ తరువాయి)

పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రభుత్వ బడుల బలోపేతానికి అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నాగవాణి, పిఎసిఎస్ డైరెక్టర్ కె. జనార్దన్ రాజు, పాఠశాల హెచ్ఎం ప్రభాకర్,రిటైర్డ్ హెచ్ఎంలు నరసింహారెడ్డి, భాస్కరాచారి, దాత తండ్రి ఆలకుంట్ల సుధాకర్, స్థానికులు లేగల వెంకటరెడ్డి,పినాకపాణి, శివరాత్రి జ్యోతి, ఏఏపిసి చైర్మన్ దుర్గమ్మ, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, హేమలత, ఎల్ల గౌడ్, సంజయ్, రాజు, శోభ, యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.



# భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. అనంతరం కాలనీవాసులు చిలుక సోమయ్య, సుంకరి ఏసయ్య మాట్లాడుతూ .. పెద్దవంగర సర్వే నెంబర్ 50/1లో 6.14 ఎకరాలు, సర్వే నెంబర్ 50/2లో 2.30 ఎకరాల భూమిని పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అయితే, ఓ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించుకోవడంతో పాటు ప్రహారీ గోడ నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. 2025 ఫిబ్రవరి 6న రెవిన్యూ అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో సరిహద్దులు వేసినా, ఈనెల 8న ట్రాక్టర్‌తో వాటిని తొలగించి భూమిని చదును చేశారని తెలిపారు. దీనిపై ప్రశ్నించిన స్థానికులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం ఎన్నో ఏళ్ల క్రితం పేదల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని రక్షించాలని, ఆక్రమణదారుడిపై తగు చర్యలు తీసుకోవాలన్నా రు. సమస్యకు శాశ్వత సరిహద్దులు ఏర్పాటు చేయాలని రెవిన్యూ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో చిలుక వెంకన్న, చెరుకు సాలయ్య, జలగం నాగరాజు, రాంపాక ముత్తయ్య, చిలుక మధురమ్మ, జ్యోతి, శ్రీలత, యాకమ్మ, వినోద, ప్రమీల పాల్గొన్నారు.

# ఘనంగా బాల మైసమ్మ పండుగ

తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-సెప్టెంబర్ 11:

వానకాల పంట పనులు ముగిసిన సందర్భంగా రైతులు సంప్రదాయ పద్ధతిలో ఘనంగా బాల మైసమ్మ తల్లి పండుగ జరుపుకున్నారు. గురువారం మండలంలోని ఫతేపురం గ్రామంలో బాల మైసమ్మ తల్లికి సమిష్టిగా ఏకపోతు బలి ఇచ్చి, పంటలు బాగుపడాలని, భవిష్యత్తులోనూ వ్యవసాయ పనులు సాఫీగా సాగాలని ప్రార్థనలు చేశారు. డాక్టర్ యూనియన్ రైతులు, ట్రాక్టర్ యజమానులు కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐచర్ ట్రాక్టర్ కంపెనీ డీలర్ సహకారం అందించడం విశేషం. రైతులు సమిష్టిగా పండగ వాతావరణాన్ని సృష్టించుకోవడంతో పాటు, సాంప్రదాయ ఆచారాలు, ఆనందోత్సాహాలు కలసి చోటుచేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐచర్ ట్రాక్టర్ మార్కెటింగ్ మేనేజర్ నిఖిల్, డీలర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, యాకేష్, మహేందర్, రాజేష్, సాయి, మధుసూధనరెడ్డి, రామ్మోహన్, యకన్న, వెంకటరెడ్డి, సోమరాజ్, సంతోష్‌తో పాటు గ్రామంలోని అనేక మంది రైతులు పాల్గొన్నారు.



# గౌరవ డాక్టరేట్ బిరుదు సాధించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్

- సంబరాలు చేసుకున్న పూర్వ విద్యార్థులు

తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-సెప్టెంబర్ 11:



గౌరవ డాక్టరేట్ బిరుదు సాధించినందుకు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ ఆనందం వ్యక్తపరిచారు. గురువారం డివిజన్ పరిధిలోని స్థానిక విశ్రాంతి భవనంలో, గౌరవ డాక్టరేట్ బిరుదు సాధించిన మంగళపల్లి హుస్సేన్ కు, సామాజిక మాధ్యమంల ద్వారా ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు హుస్సేన్ ను శాలువతో సన్మానించి మిఠాయి తో నోటిని తీపి చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు స్నేహితులు మాట్లాడుతూ మాతో పదవ తరగతి చదివిన హుస్సేన్ కు గౌరవ డాక్టరేట్ బిరుదు రావడం మా అందరికీ చాలా సంతోషంగా ఉందన్నారు.సమాజం గర్వించదగ్గ సేవలను అందిస్తున్న మా స్నేహితుడిని గౌరవ డాక్టర్ లభించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవలు మరెన్నో సమాజానికి అందించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన మా స్నేహితుడు ఉండడం నాకు గర్వకారణం అని తెలిపారు. ఈ సందర్భంగా మాతో పదవ తరగతి అభ్యసించిన పదవ తరగతి స్నేహితులతో సన్మానాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నేను సంస్థ స్థాపించినప్పటి నాతోటి స్నేహితులు నాకు అన్నదండగా ఉంటూ సహాయ సహకారాలు అందించడం వలన నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని సమాజం నేను నిర్మించిన సంస్థను నన్ను స్ఫూర్తిగా తీసుకునే స్థాయిలో ఉండడం నేను చేసే కార్యక్రమాలలో నా తోటి స్నేహితులు సూచనలు అందించడం వారు స్నేహపూర్వకంగా ఇచ్చినటువంటి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు బాధ్యతయుతంగా వెలుతానని తెలిపారు. పదవ తరగతి నాతో చదివిన ఆ స్నేహితులు ఈ రోజు నన్ను సన్మానించడం సంతోషంగా ఉండడమే కాకుండా నా యొక్క బాధ్యతను గుర్తు చేసిందని తెలిపారు. అంతేకాకుండా సమాజంలో చాలామందికి మానవ హక్కుల గురించి తెలియజేయడం నా యొక్క బాధ్యత అని అన్నారు అటవీ ప్రాంతంలో నివసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటూ మానవ హక్కులను గురించి వారికి తెలియజేస్తూ సమాజంలో వారి యొక్క జీవన విధానం మెరుగుపరిచే విధంగా చైతన్యము తీసుకొస్తామని అన్నారు. టీచర్ యాకయ్య, టీచర్ రాంబాబు, మిత్రులు యకేష్ గౌడ్, వెంకటేష్,శరత్,రాము,వీరస్వామి, ఎం వెంకటరమణ, షరతు,వల్లపు లింగరాజు,విజయ్ కుమార్,శ్రీనాథ్.యాకేందర్, రమేష్. వెంకటేష్, నాగరాజు,రాజు,శ్రీను,కృష్ణ, భరత్,యాకేష్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.